# శ్రీ సాయిరామ్‌లో ముగిసిన జాతీయ సదస్సు

**ఆంధ్రజ్యోతి, చెన్నై:** నగరానికి చెందిన శ్రీ సాయిరామ్ ఇంజనీరింగ్ కాలేజీ అనుబంధ సంస్థ శ్రీ సాయిరామ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో రెండు రోజులు జరిగిన జాతీయ సదస్సు గురువారం ముగిసింది. 'స్ట్రక్చరల్ ఈక్వేషన్ మాడ్యూల్ (ఎస్ఈఎం) యూసింగ్ ఎస్‌పీఎస్‌ఎస్ అండ్ ఏఎంఓఎస్ ఫర్ క్వాంటిటేటివ్ డేటా అనాలసిస్' పేరుతో 16,17 తేదీల్లో తూర్పు తాంబరం లోని కాలేజీ ఆవరణలో నిర్వహించిన జాతీయ సదస్సులో పలు వర్సిటీలు, కాలేజీలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు వర్సిటీ తన ప్రకటనలో తెలిపింది. గురువారం సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో అన్నామలై వర్సిటీకి చెందిన డాక్టర్ ఎ.జాన్ విలియం ఫ్లెక్సీ ముఖ్య అతిథిగా హాజరై సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. దేశంలో నిర్మాణం పెరుగుతోందనీ, భారీ భవనాల నిర్మాణానికి సంభందించి మరింత పరిశోధనలు జరగాలనీ, అందుకు వర్సిటీ, పరిశ్రమవర్గాలు కలిసి ముందుకు సాగాలనీ ఫ్లెక్సీ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.





సదస్సులో ప్రసంగిస్తున్న నిర్వాహకులు